

మసీదు సమీపంలోని మైనార్టీలను ఓటు అభ్యర్థిస్తున్న విద్యాసాగర్‌రావు

## ఆశీర్వదించి.. కారు గుర్తుకు ఓటెయండి

**- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మారుతీనగర్, నవంబర్ 21: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేయ్యండని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముస్లింలను కోరారు. శుక్రవారం పాత బస్టాండ్ సమీపంలోని మసీదు వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి చేసిన అభివృద్ధి, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఓటు అభ్యర్థించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోద్దని, తనను ఆదరించినట్లుగానే తన తనయుడిని ఆదరించి, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ శ్రేణులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సంజయ్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు



మెట్‌పల్లి : పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

మెట్‌పల్లి, నవంబర్ 24: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల భారీ మెజార్టీతో గెలుపొందాలని వేడుకుంటూ మెట్‌పల్లి పట్టణంలోని మూడో వార్డులో గల పోచమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం నాయకులు అరిసె మురళి, వనజ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వార్డులో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

మారుతీనగర్, నవంబర్ 24: పట్టణంలోని 23వ వార్డు లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ యువజన నేత ఒజ్జెల శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వృద్ధులు, యువకులు, మహిళలను కలుస్తూ కారు గుర్తుకు ఓటేయ్యండంటూ అభ్యర్థించారు.

మల్లాపూర్, నవంబర్ 24: మండలకేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఆయా గ్రామా ల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల, నవంబర్ 24: పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఆ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే స్థానిక నాయకుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, బలిజ పద్మ-రాజారెడ్డి, ఆడెపు కమల మధు, పేర్ల సత్యం, లోకిని వెంకి, నాయకులు చిత్తారి ఆనంద్, పొట్ట సురేందర్ తదితరులున్నారు.

కోరుట్ల రూరల్, నవంబర్ 24: సంగెం గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా ఆయన సతీమణి దీప్తి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, సర్పంచ్ చెప్యాల నర్సయ్య, ఉప సర్పంచ్ సాగరిక, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సుధవేని భూమయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 24: జగ్గసాగర్ గ్రామంలోని బీడీ కంపెనీలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. దేశంలో బీడీ కార్మికులకు పింఛను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే విడుతల వారీగా బీడీ పింఛన్ రూ. 5,016కు పెంచుతామని పేర్కొన్నారు. బీడీ కార్మికులు మ రోసారి కారు గుర్తుకు ఓటేసి సంజయ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పుల్ల జగన్‌గౌడ్, ముదాం నర్సింలు పాల్గొన్నారు.



కోరుట్ల: పట్టణంలోని మసీద్ వద్ద ఓటు అభ్యర్థిస్తున్న డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



కోరుట్ల : బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులతో బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

# బీఆర్‌ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం

- కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- పట్టణంలోని మసీదుల వద్ద ప్రచారం
- అభివృద్ధి, పథకాలు వివరించి కారు గుర్తుకు ఓటెయాలని విన్నపం



మెట్‌పల్లి : బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలతో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల, నవంబర్ 24: బీఆర్‌ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, మైనార్టీలను అన్ని విధాలుగా అండగా నిలిచే బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని ఐబీ రోడ్డు, కాల్వగడ్డ వద్ద గల ముస్లింల ప్రార్థనా మందిరాల వద్ద శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీలకు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాన్ని అందజేసి, సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. తెలంగాణలో మైనార్టీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసిందన్నారు. మైనార్టీలకు అండగా నిలిచే బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని సంజయ్ విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, నాయకులు ముబీన్ పాషా, ఏఆర్ అక్బర్, సజ్జు, బాబా తోపాటు తదితరులున్నారు.

### కోరుట్లలో 100 మంది చేరిక

పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమక్షంలో సుమారు 100 మంది యువకులు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి సంజయ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్ పేర్ల సత్యం, గుర్రాల ప్రవీణ్, చిత్తారి ఆనంద్, తదితరులున్నారు.

### వివిధ సంఘాల నాయకులు

మెట్‌పల్లి, నవంబర్ 24: పట్టణానికి చెందిన ఎల్లాపి సంఘం, ఆత్మనగర్ వడ్డెర సంఘం, ఇబ్రహీంపట్నం మాల సంఘం సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. మెట్‌పల్లిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సమక్షంలో గులాబీ తీర్థం తీసుకున్నారు. వీరిని గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని, పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కష్టపడి పనిచేసే కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు భరోసా ఇచ్చారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్‌ఎస్ పాలనలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు
- కోరుట్లలో శాంతియుత వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారు
- ప్రతిపక్షాలు విజ్ఞతను మరిచి ప్రవర్తిస్తున్నారు
- అభివృద్ధి గురించి ప్రశ్నించాలి తప్ప దూషణలు పనికిరాదు
- కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, నవంబర్ 24: గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక పింఛన్లు అందిస్తున్న నియోజకవర్గంగా కోరుట్ల నిలిచిందని కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సంజయ్ విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు అహంకారంతో మాట్లాడుతున్నారని, వారు అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలని చెబుతున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ నాయకులు కరెంట్ మోటర్లకు మీటర్లు బిగించాలని బాహటంగా చెబుతున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లించిన వాటిలో సగభాగం కూడా నిధులు కేటాయించడం లేదన్నారు. రాష్ట్రానికి తాము ఇచ్చిన నిధులతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బీజేపీ నాయకులు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వ్యవసాయ మోటర్లకు మీటర్లకు పెట్టని కారణంగా తెలంగాణకు నిధులు ఇవ్వలేదని బాహటంగా చెబుతున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వస్తే రైతులు అరిగోస పడుతారని చెప్పారు. ఏటా ప్రభుత్వానికి రూ. 5 వేల కోట్ల నష్టం జరుగుతున్నా రైతన్నల శ్రేయస్సు కోరి సీఎం కేసీఆర్ మోటర్లకు మీటర్లు పెట్టేందుకు ఒప్పుకోలేదన్నారు. ప్రతిపక్ష నాయకులు కొంతమంది చిన్నా, పెద్ద తేడా లేకుండా విచక్షణ మరిచి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. శాంతియుత వాతావరణంలో ఉన్న ప్రజల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అభివృద్ధి విషయంలో తమను ప్రశ్నించాలని, రెచ్చగొట్టేలా మితిమీరి వ్యాఖ్యలు చేయడం సంస్కారం అనిపించుకోదని హితవు పలికారు. రైతాంగం, ప్రజలు ప్రతిపక్షాలు అనుసరిస్తున్న సిద్ధాంతాలు గమనించాలని సూచించారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పుట్టిన బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్లలో అర్హులైన గూడు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టిస్తామన్నారు. ఇందుకోసం స్థలాన్ని సేకరించామని అధికారంలోకి వచ్చిన ఆరునెలల కాలంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు సింగిరెడ్డి నారాయణ రెడ్డి, సాయిని రవీందర్‌రావు, బలిజ రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.